క్లుప్తంగా

భగత్‌సింగ్ వర్ధంతి పోస్టర్లు ఆవిష్కరణ


వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

ఖమ్మంరూరల్: ఈనెల 23న జరగనున్న భగత్ సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురు వర్ధంతి సభ వాల్ పోస్టర్లను మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్డులో ఏఐవైఎఫ్ నాయకులు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి మామిండ్ల శ్రీనాథ్‌రెడ్డి మాట్లాడుతూ 23వ తేదీన నిర్వహించే కాగడాల ప్రదర్శన, సభలో యువత పెద్దసంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు గణపారపు ఉపేందర్, దండి రమేష్, ఎం.కిరణ్, పి.అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

దోపిడీకి వ్యతిరేకంగా పోరాటం

రఘునాథపాలెం: అన్యాయాలు, దోపిడీకి వ్యతిరేకంగా పోరాడటమే భగత్‌సింగ్‌కు ఇచ్చే నివాళి అని యూటీఎఫ్ రాష్ట్ర నాయకుడు నాగ మల్లేశ్వరరావు, డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు చింతల రమేష్ తెలిపారు. భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యాన మండలంలోని చిమ్మపూడి హైస్కూల్‌లో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. హైస్కూల్ హెచ్‌ఎం లలితభవాని, ఉపాధ్యాయులు రజిత, మనోజ, పద్మ, కాశయ్య, నాయకులు జోనెబోయిన నవీన్, మనోజ్, లోకేష్, గీతాంజలి, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

రేషన్‌కార్డు లేకున్నా 'యువ వికాసం' ఇవ్వాలి

నేలకొండపల్లి: పదేళ్లుగా రేషన్‌కార్డులు జారీ చేయనందున కార్డు లేకున్నా రాజీవ్ యువ వికాస పథకం కోసం దరఖాస్తుకు అవకాశం కల్పించాలని ఏఐవైఎఫ్ పాలేరు డివిజన్ ప్రధాన కార్యదర్శి మామిండ్ల శ్రీనాథ్‌రెడ్డి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ అన్ని పథకాలకు రేషన్‌కార్డులు లింక్ చేస్తున్న ప్రభుత్వానికి గత పదేళ్ల నుంచి కార్డులు జారీ కాని విషయం తెలియదా అని ప్రశ్నించారు. ఇకనైనా ఈ నిబంధన తొలగించి అర్హులందరికీ రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా అర్హులందరికీ లబ్ధి చేకూర్చాలని ఆయన డిమాండ్ చేశారు.

తిరుపతమ్మ తల్లికి బోనాలు


బోనాలతో వెళ్తున్న మహిళలు

కామేపల్లి: మండలంలోని తాళ్లగూడెంలో గోపయ్య సమేత శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారికి స్థానికులు శుక్రవారం బోనాలు సమర్పించారు. ఇటీవల గోపయ్య సమేత శ్రీ లక్ష్మీ తిరుపతమ్మతల్లి కల్యాణం నిర్వహించగా శుక్రవారం 16రోజుల పండుగ జరుపుకున్నారు. ఇందులో భాగంగా మహిళలు బోనాలతో ఆలయానికి వెళ్లి తల్లికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో పుచ్చకాయల వెంకటేశ్వర్లు, బాబు, కృష్ణయాదవ్, చిన్న వెంకటేశ్వర్లు, కోటయ్య, వెంకటకృష్ణ, శ్రీను, వెంకటస్వామి, ఎర్రబోయిన నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	కోర్టు
వినోద	ఛావా, సాలార్
సాయిరాం	పెళ్లి కాని ప్రసాద్
శ్రీనివాస	సాలార్, ఆఫీసర్ ఆన్ డ్యూటీ, తండేల్
ఆదిత్య	కిస్ కిస్ కిసిక్, ఆర్టిస్టు

- ఖమ్మంవ్యవసాయం

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	20	బచ్చలికూర	4
వంకాయ	24		20
బెండకాయ	34	పాలకూర	4
పచ్చిమిర్చి	24		20
కాకార	34	చుక్కకూర	4
బీర	44		20
దొండ	30	తోటకూర	4
పొట్లకాయ	40		20
చిక్కుడు	84	గోంగూర	3
గోరుచిక్కుడు	48		20
క్యాబేజీ	20	మెంతికూర	3
క్యాలీఫ్లవర్	35		20
ఆలుగడ్డ	28	కొత్తిమీర	1
చామగడ్డ	58		25
క్యారెట్	24	పుదీన	1
బీట్‌రూట్	20		20
క్యాప్సికం	40	-ఖమ్మం వ్యవసాయం	

ఈ రోడ్డుకు మోక్షమెప్పుడు ?!

- చెరుకూరితోట రోడ్డులో ప్రమాదకరంగా మూలమలుపులు
- గతంలో నిధులు కేటాయించినా మళ్లీ వెనక్కి..
- పలు ప్రాంతాలకు 'కనెక్టివిటీ'గా ఉన్నా నిర్లక్ష్యం


రహదారిలో ప్రమాదకరంగా ఉన్న మలుపులు


మట్టి, కంకర తేలి అధ్వానంగా మారిన రోడ్డు

ఖమ్మంవన్‌టౌన్: ఖమ్మం నగరంలోని అన్ని ప్రధాన ప్రాంతాల్లో నూతనంగా రోడ్లు నిర్మించారు. కానీ అల్లీపురం, కొత్తగూడెం నుండి గొల్లగూడెం రోడ్డును కలిపే చెరుకూరి మామిడితోట రోడ్డుకు మాత్రం ఏళ్లు గడిచినా మోక్షం లభించడం లేదు. ఈ రోడ్డును డబుల్ లేన్‌గా అభివృద్ధి చేస్తే విద్యాసంస్థలు, జిల్లా కోర్టుతో పాటు బైపాస్ రోడ్డుకు వెళ్లే వారికి దూరం తగ్గుతుంది. ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోనే ఈ గ్రామాలు ఉండగా.. నిత్యం నగరానికి వెళ్లే క్రమాన మూలమలుపులు, గతుకుల రోడ్డుపై ప్రమాదాలు ఎదుర్కొంటు ప్రయాణం సాగిస్తున్నారు. ఇప్పటికే అల్లీపురం సమీపాన గ్రీన్ ఫీల్డ్ పూర్తికావొస్తుండడంతో ఈ రహదారిని అభివృద్ధి చేస్తే అర్బన్ ప్రాంతవాసులకు హైవేను ఎక్కేందుకు సులువుగా ఉంటుంది.

అందరికీ తెలిసిన రహదారే...

నగరవాసులకే కాదు, జిల్లాలోని మంత్రులు, ముఖ్యమంత్రులకు సైతం ఈ రోడ్డు సుపరిచితమే. గతంలో బీఆర్‌ఎస్ పార్టీ ప్లీనరీ ఈ ప్రాంతంలోనే జరిగింది. ఇక ఏటా కార్తీకమాసం వచ్చిందంటే కులాలు, పార్టీల వారీగా జరిగే వనభోజనాలు, పాఠశాలల విద్యార్థుల విహార యాత్రకు చెరుకూరి మామిడి తోట వేదిగా మారుతోంది. దీంతో ఏటా కార్తీకమాసంలో ఈ రోడ్డుపై అవసరమైన మరమ్మతులు చేసి అందంగా తీర్చిదిద్దుతారు. కానీ శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి చేయడంపై ఎవరూ దృష్టి సారించకపోవడం గమనార్హం. ఫలితంగా ప్రమాదకరంగా మూలమలుపులు ఉన్న నేపథ్యాన తరచుగా వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు.

నిధులు ఇచ్చినా...

గత ప్రభుత్వ హయాంలో ఈ రోడ్డును వెడల్పు చేసేందుకు నిధులు కేటాయించారు. రోడ్డు విస్తరణ, అభివృద్ధి పనులకు టెండర్లు సైతం ఆహ్వానించారు. కానీ చివరి దశలో ఏమైందో తెలియదు కానీ ఆ ప్రతిపాదనలు పక్కనపెట్టేశారు. ఇప్పటికైనా ఖమ్మం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో పాటు మేయర్ నీరజ, కమిషనర్ అగస్త్య ఈ రోడ్డు వెడల్పు, డివైడర్ల నిర్మాణం, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు కృషి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

దూరాభారం తగ్గుతుంది..



ఈ రోడ్డును వెడల్పు చేస్తే అల్లీపురం, కొత్తగూడెం వాసులకు సౌకర్యవంతంగా ఉంటుంది. అనేక పాఠశాలలు, కళాశాలలు, కోర్టుతో సహా కొత్త బస్టాండ్, బైపాస్ రోడ్డు ద్వారా ఇతర ప్రదేశాలకు వెళ్లేందుకు దూరం తగ్గుతుంది. ఈ విషయాన్ని గుర్తించి రోడ్డును అభివృద్ధి చేయాలి.

– బుడిగె ఉపేందర్, ఆటోడ్రైవర్

అందరికీ ప్రయోజనం...



ముస్తఫానగర్ అల్లీపురం రోడ్డు మాదిరి చెరుకూరి మామిడి తోట రోడ్డును సైతం అభివృద్ధి చేస్తే అందరికీ ప్రయోజనకరంగా ఉంటుంది. రానున్న రోజుల్లో గ్రీన్‌ఫీల్డ్ హైవే కూడా పూర్తయితే ఆ హైవే పైకి చేరేందుకు దగ్గర దారి అవుతుంది. పాలకులు ఆ దిశగా ఆలోచించాలి.

– వడ్డెపూడి మల్లేశ్వరరావు, కొత్తగూడెం

కేఎంసీ సమాచారం

స్వచ్ఛ సర్వేక్షణ్‌పై ఫీడ్ బ్యాక్

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో పారిశుద్ధ్య పనులపై ప్రజల నుండి జవాన్లు ఫీడ్ బ్యాక్ తీసుకోవడమే కాక స్వచ్ఛ సర్వేక్షణ్ యాప్‌లో నమోదు చేయించాలని అసిస్టెంట్ కమిషనర్ అహ్మద్ షఫీ ఉల్లా సూచించారు. కేఎంసీ కార్యాలయంలో శుక్రవారం ఆయన శానిటరీ సూపర్‌వైజర్, ఎస్‌ఐ, జవాన్లతో స్వచ్ఛ సర్వేక్షణ్, ట్రేడ్ లైసెన్స్, ఆస్తి పన్నుల వసూళ్లపై సమీక్షించారు. జవాన్లు పారిశుద్ధ్య పనులు పరిశీలిస్తూనే జన సముదాయం ఉన్న ప్రాంతాల్లో స్వచ్ఛ సర్వేక్షణ్ ఫీడ్ బ్యాక్ సేకరించాలని తెలిపారు. అంతేకాక ఎస్‌ఐలు, జవాన్లు ట్రేడ్ లైసెన్సుల వసూళ్లపై దృష్టి సారించాలన్నారు. ఆస్తి పన్నులకు సంబంధించి బిల్ కలెక్టర్లకు సహకరించాలని సూచించారు. ఈనెల 30వ తేదీ వరకు జవాన్లు, ఎస్‌ఐలకు ఎలాంటి సెలవులు ఇవ్వడం జరగదని అసిస్టెంట్ కమిషనర్ స్పష్టం చేశారు.

కోతులు పట్టివేత


బంధించిన కోతులను పరిశీలిస్తున్న అసిస్టెంట్ కమిషనర్ షఫీ ఉల్లా

ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదు మేరకు కేఎంసీ అధికారులు ప్రత్యేక బృందాలతో కోతులను పట్టిస్తున్నారు. శుక్రవారం 247కోతులను బంధించగా, ఇల్లెందు అటవీ చెక్ పోస్టు ప్రాంతంలో వదిలేసినట్లు ఏఎంసీ అహ్మద్ షఫీ ఉల్లా తెలిపారు. ఎక్కడైనా కోతులతో సమస్య ఎదురైతే సమాచారం ఇవ్వాలని సూచించారు.

అక్రమ నిర్మాణం తొలగింపు

ఖమ్మం ఇందిరానగర్ ప్రాంతంలో అనుమతి లేకుండా నిర్మించిన షెడ్‌ను కేఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు తొలగించారు. కమిషనర్‌కు స్థానికులు ఫిర్యాదు చేయగా, ఆయన ఆదేశాలతో నిర్మాణాన్ని తొలగించినట్లు అధికారులు వెల్లడించారు.

ప్రారంభమైన 'పది' పరీక్షలు


తిరుమలాయపాలెం : కేంద్రం వద్ద ఎస్ఐ జగదీష్, ఉద్యోగులు


కూసుమంచి : పరీక్ష కేంద్రంలోకి వస్తున్న విద్యార్థులు

కూసుమంచి/కామేపల్లి/తిరుమలాయపాలెం/ ఖమ్మం రూరల్: ఎస్సెస్సీ వార్షిక పరీక్షలు ప్రశాంత వాతావరణంలో శుక్రవారం మొదలయ్యాయి. కూసుమంచిలోని ఉన్నత పాఠశాలలో రెండు కేంద్రాలే కాక నాయకన్‌గూడెం ఉన్నత పాఠశాలలో మరో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాలను ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీ చేయగా, ఎస్సై నాగరాజు ఆధ్వర్యాన బందోబస్తు ఏర్పాటు చేశారు. అలాగే, కామేపల్లి హైస్కూల్ కేంద్రంలో 162మంది 161 మంది, ఎంజేపల్లి హైస్కూల్‌లో 128 మందికి 127 మంది విద్యార్థులు హాజరయ్యారని ఎంఈఓ వెంకట్ తెలిపారు. ఇక తిరుమలాయపాలెం మండలంలోని తిరుమలాయపాలెం, పిండిప్రోలు, బీరోలు, సుబ్లేడు పరీక్ష కేంద్రాల్లో 425 మంది విద్యార్థులకు గాను సుబ్లేడు కేంద్రంలో ఒక విద్యార్థి గైర్హాజరయ్యారు. కేంద్రాల వద్ద ఎస్ఐ కూచిపూడి జగదీష్ ఆధ్వర్యాన బందోబస్తు నిర్వహించారు. కాగా, తిరుమలాయపాలెం పాఠశాలలో మధ్యాహ్న భోజన నిర్వహణను డీఈఓ సోమశేఖరశర్మ తనిఖీ చేసి పదో తరగతి విద్యార్థులకు ఇబ్బందులు ఎదురుకాకుండా భోజనం సమకూర్చాలని ఆదేశించారు. ఇక ఖమ్మం రూరల్ మండలంలో ఆరు కేంద్రాలు ఏర్పాటుచేయగా 1,035మంది విద్యార్థులకు గాను 1,032మంది హాజరయ్యారని అధికారులు తెలిపారు.

కార్మికులకు ఈఎస్ఐ ఆస్పత్రి సౌకర్యం కల్పించాలి


మహాసభల పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

ఖమ్మంఅర్బన్: భవన నిర్మాణ కార్మికులకు ఈఎస్ఐ ఆస్పత్రిలో చికిత్స సౌకర్యం కల్పించాలని ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పేరబోయిన వెంకన్న కోరారు. ఈనెల 25న మహబూబ్‌నగర్‌లో జరగనున్న ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘ రాష్ట్ర మహాసభల వాల్‌పోస్టర్లను ఖమ్మం బల్లేపల్లిలో శుక్రవారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఈఎస్ఐ చికిత్సతో పాటు 50 ఏళ్లు దాటిన కార్మికులకు పింఛన్ తదితర అంశాలపై ఉద్యమ కార్యాచరణ రూపొందించనున్న సభలను విజయవంతం చేయాలన్నారు. నాయకులు కె.శ్రీనివాస్, వేమల ఉపేందర్, కృష్ణ ,నాగరాజు, శ్రీను ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

'బంతి బువ్వ' పుస్తకావిష్కరణ

ఖమ్మం సహకారనగర్: ఖమ్మంకు చెందిన డాక్టర్ రామారావు గంజికుంట్ల రచించిన 'బంతి బువ్వ' పుస్తకాన్ని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఆవిష్కరించారు. జిల్లా మాండలిక పదాలతో రూపొందించిన ఈ పుస్తకావిష్కరణలో కాళోజి పురస్కార గ్రహీత డాక్టర్ సీతారాం, ప్రిన్సిపాల్ పద్మావతి, అధ్యాపకులు పాసుగోటి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

కొత్త కోర్సుల ప్రతిపాదనలపై సమావేశం

ఖమ్మం సహకారనగర్: ఖమ్మంలోని యూనివర్సిటీ పీజీ కళాశాలలో కొత్త కోర్సుల ఏర్పాటుకు ఇటీవల కేయూకు ప్రతిపాదనలు సమర్పించారు. ఈమేరకు అధికారుల బృందం తనిఖీ రానున్నందున ఏర్పాట్లలో నిమగ్నమైనట్లు ప్రిన్సిపాల్ రవికుమార్ తెలిపారు. ఇందులో భాగంగా శుక్రవారం కళాశాలలో సమావేశమైన ఎంసీఏ, ఎమ్మెస్సీ(గణితం), ఎంపీఈడీ(మాస్టర్ ఫిజికల్ ఎడ్యుకేషన్) కోర్సుల ప్రతిపాదనలపై చర్చించామని వెల్లడించారు.

క్యాంపస్ ఇంటర్వ్యూల్లో 46మంది ఎంపిక

ఖమ్మం సహకారనగర్: ప్రముఖ వాహన రంగ సంస్థ రెనాల్ట్ నిస్సాన్‌లో ఉద్యోగాలకు తమ కళాశాలకు చెందిన 46 మంది విద్యార్థులు క్యాంపస్ ఇంటర్వ్యూల ద్వారా ఎంపికయ్యారని ఎస్బీఐటీ చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ఈసందర్భంగా ఉద్యోగాలకు ఎంపికైన వారిని శుక్రవారం ఆయన అభినందించి మాట్లాడారు. వీరికి వార్షిక వేతనం రూ.3లక్షలు అందుతుందని తెలిపారు. కరస్పాండెంట్, సెక్రటరీ జి.ధాత్రి, అకడమిక్ డైరెక్టర్లు గుండాల ప్రవీణ్‌కుమార్, గంధం శ్రీనివాసరావు, శివప్రసాద్, రవీంద్రబాబు, ఎస్.శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

'ఉపాధి' పనులపై విచారణ

తిరుమలాయపాలెం: మండలంలోని 40 గ్రామపంచాయతీల్లో 2023–24 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన ఉపాధి హామీ పనులపై సోషల్ ఆడిట్ బృందాలు శుక్రవారం విచారణ చేపట్టాయి. సుమారు రూ.5.68 కోట్లతో చేపట్టిన పనుల రికార్డులు, కూలీల వివరాలు, వేతనాల చెల్లింపుపై ఆరా తీశారు. ఈ వివరాల ఆధారంగా 27వ తేదీన ఓపెన్ ఫోరం నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

పోషకాహారంపై అవగాహన

కూసుమంచి: మండలంలోని మల్లేపల్లి జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులకు పోషకాహారం ఆవశ్యకత, మంచి ఆహార అలవాట్లపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఇన్‌స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్‌మెంట్ సంస్థ ఆధ్వర్యాన ఆరోగ్యమైన ఆహారం, వంట పద్ధతులు వివరించారు. జిల్లా కోఆర్డినేటర్ నాగఫణితో పాటు స్వప్న, సునీత, ఉపేందర్, సూర్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలి

ఖమ్మంరూరల్: వినియోగదారులకు నాణ్యమైన, అంతరాయాలు లేని విద్యుత్ సరఫరా చేయాలని ఏడీఈ నాగేశ్వరరావు సూచించారు. మండలంలోని వరంగల్ క్రాస్‌రోడ్డులో జరిగిన ఉద్యోగుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వేసవిలో డిమాండ్ దృష్ట్యా ముందస్తుగా సమస్యలు పరిష్కరించి అంతరాయాలు ఎదురుకాకుండా చూడాలని తెలిపారు. డీఈ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందు

ఖమ్మం సహకారనగర్: తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యాన ఖమ్మంలోని సంఘం కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం ఇఫ్తార్ విందు ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో టీజీవోస్ జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి మాట్లాడగా, సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గుగులోతు బిక్కు, కాంపాటి వెంకటరమణతో పాటు కోడి లింగయ్య, గఫార్, పాషా, వెంకటేశ్వరరావు, చావా నారాయణరావు, రెహమాన్ పాల్గొన్నారు.

మెట్రాలజీ అధికారిని కలిసిన డీలర్లు

ఖమ్మంరూరల్: లీగల్ మెట్రోలజీ ఆఫీసర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన బి.ప్రవీణ్‌కుమార్‌ను జిల్లా పెట్రోలియమ్ డీలర్ల అసోసియేషన్ ప్రతినిధులు కలిశారు. ఈమేరకు ఈశ్వరప్రగాడ రంగనాథ్, కూరపాటి మంజుల, వజినెపల్లి శ్రీనివాసరావు శుక్రవారం ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, ఎం.గోపాల్‌రావు, వి.శ్రీనివాస్, డి.నగేష్, రవి, జి.జనార్దన్‌రావు పాల్గొన్నారు.

ప్రయాణికులకు గులాబీలతో స్వాగతం

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం సిటీ బస్టాండ్‌లో ప్రయాణికులకు శుక్రవారం కండక్టర్లు గులాబీలు అందించి స్వాగతం పలికారు. ప్రయాణానికి ఆర్టీసీ బస్సులనే ఎంచుకోవాలని కోరారు. డీఎం పి.దినేష్‌కుమార్, ఉద్యోగులు రామిశెట్టి రామయ్య, .సతీష్, మాధవరావు, శైలజ, రవి శ్రీనివాస్, రాజేష్, యాకూబ్‌పాషా, నాగమణి పాల్గొన్నారు.


ప్రయాణికులకు పూలు ఇస్తున్న కండక్టర్

ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు


ఏదులాపురంలో పనులను పరిశీలిస్తున్న కమిషనర్

సాక్షి ఎఫెక్ట్..

ఖమ్మంరూరల్: ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా చేపడుతున్నారు. కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారడమే ఇతర సమస్యలు పేరుకుపోయాయని ఈనెల 20న 'గాడిన పడని మున్సిపాలన' శీర్షికన 'సాక్షి'లో కథనం ప్రచురితమైంది. దీంతో స్పందించి కమిషనర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి శుక్రవారం ఏదులాపురం, వెంకటగిరి, పెదతండా, గుర్రాలపాడులో పరిశీలించి సైడ్ కాల్వల్లో పేరుకుపోయిన మురుగునీరు, వీధుల్లో చెత్తాచెదారాన్ని తీయించారు. అంతేకాక రెండు నెలలుగా నిలిచిపోయిన జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీని ప్రారంభించడంతో ప్రజలకు ఊరట లభించినట్లయింది.

డిప్యూటీ ఆర్‌ఎంగా మల్లయ్య

ఖమ్మంమయూరిసెంటర్: టీజీఎస్ ఆర్టీసీ ఖమ్మం రీజియన్ డిప్యూటీ ఆర్‌ఎంగా వి.మల్లయ్య శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల ఆయనను ఖమ్మంకు కేటాయించగా బాధ్యతలు స్వీకరించాక ఆర్‌ఎం ఏ.సరిరామ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అలాగే, మల్లయ్యకు కార్యాలయ ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు.

కాంగ్రెస్ హయాంలోనే పల్లెల అభివృద్ధి


రోడ్డు శంకుస్థాపనలో పాల్గొన్న నాయకులు, గ్రామస్తులు

నేలకొండపల్లి: కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకే పల్లెల్లో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని చెరువుమాధారం సొసైటీ మాజీ చైర్మన్ ఈవూరి శ్రీనివాసరెడ్డి తెలిపారు. చెరువుమాధారంలో రూ.29 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్ల పనులకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. గ్రామస్తులు తుమ్మా ధనమూర్తి, కృష్ణారెడ్డి, చీర్ల భాస్కర్‌రావు, వై.శ్రీనివాసరావు, ఎం.వెంకటేశ్వరరావు, కాటం వెంకటరెడ్డి, సూరేపల్లి రవి, నందిగామ సత్య తదితరులు పాల్గొన్నారు.

అడవుల రక్షణ అందరి బాధ్యత


కరపత్రాలతో చంద్రశేఖర్, అధ్యాపకులు

ఖమ్మం సహకారనగర్: అడవులు, పర్యావరణాన్ని పరిరక్షించుకోవడాన్ని అందరూ బాధ్యతగా భావించాలని పర్యావరణవేత్త, గ్రీన్ వారియర్ జేవీఎస్.చంద్రశేఖర్ తెలిపారు. ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా ఖమ్మంలోని ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో జువాలజీ విభాగం ఆధ్వర్యాన 'ఫారెస్ట్ అండ్ ఫుడ్' అంశంపై నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రతీఒక్కరు మొక్కలు నాటడమే కాక సంరక్షిస్తే మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు. అనంతరం అవగాహన కరపత్రాలు ఆవిష్కరించారు. కళాశాల జంతు శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఎం.సునంద, అధ్యాపకులు చెంచురత్నయ్య, ఎం.శ్రీనివాస్, నరేష్, బి.కవిత, బి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ట్రంక్‌రోడ్డులో చలివేంద్రం


చలివేంద్రాన్ని ప్రారంభించిన నాయకులు

ఖమ్మంవన్‌టౌన్: వేసవి దృష్ట్యా బాటసారుల కోసం ఖమ్మంలోని ఆటోనగర్‌లో ఫోర్‌వీలర్స్ ఆటో టెక్నీషియన్ల అసోసియేషన్ ఆధ్వర్యాన చలివేంద్రం ఏర్పాటు చేశారు. ట్రంక్‌రోడ్డులో ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రాన్ని డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, కాంగ్రెస్ ఖమ్మం బ్లాక్ 'ఏ' అధ్యక్షుడు ఎర్రం బాలగంగాధర తిలక్ శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నల్లపు శ్రీను, కన్నం ప్రసన్నకృష్ణ, బాణాల లక్ష్మణ్, శంకర్‌నాయక్, గజ్జల లక్ష్మీవెంకన్న, గంజి సూర్యనారాయణ, బొమ్మ ఉదయ్, శివ, పత్తికొండ శ్రీను, సైదులు, బొమ్మ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అజయ్‌తండాలో...

నేలకొండపల్లి: వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని నేలకొండపల్లి ఎంపీడీఓ ఎం.యర్రయ్య సూచించారు. మండలంలోని అజయ్‌తండాలో భూక్యా రుక్మిణీ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఎంపీఓ సీ.హెచ్.శివ, పంచాయతీ కార్యదర్శి ఆవుల నవ్య, సీఐఎస్ఎఫ్ ఏఎస్ఐ భూక్యా రామకృష్ణతో పాటు బి.సుశీల, భద్రమ్మ, భాస్కర్‌రావు, పద్మ, సక్రునాయక్, పార్వతిబాయి, టి.నరేష్, రామోజీ, బి.రామారావు తదితరులు పాల్గొన్నారు.

27న మండల కేంద్రాల్లో ధర్నాలు



సమావేశంలో మాట్లాడుతున్న అశోక్

ఖమ్మం మామిళ్లగూడెం: అర్హత కలిగిన వారికి ఆసరా పింఛన్లు మంజూరు చేయడమే కాక పింఛన్ నగదు పెంచాలనే డిమాండ్‌తో ఈనెల 27న మండల కేంద్రాల్లో ధర్నాలు నిర్వహించనున్నట్లు మాస్‌లైన్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఆవుల అశోక్ తెలిపారు. ఖమ్మంలోని రామనరసయ్య విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల వేళ ఇచ్చిన ఏ హామీని ప్రభుత్వం నెరవేర్చడం లేదని ఆరోపించారు. ఈమేరకు పింఛన్ అంశంపై 26వ తేదీ సర్వే చేపట్టిన 27న ధర్నాలు నిర్వహిస్తున్నట్లు తెఇపారు. నాయకులు ఆవులు మంగతాయి, టి.ఝాన్సీ, కోలేటి నాగేశ్వరరావు, సీహెచ్.శిరోమణి, కె.శ్రీనివాస్, శోభన్, లక్ష్మణ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ డిప్యూటేషన్లు రద్దు చేయండి


డీఈఓకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

తిరుమలాయపాలెం: ఉపాధ్యాయులకు అక్రమంగా డిప్యూటేషన్లు కేటాయించడం సరికాదని, ఇప్పటికే ఇచ్చిన డిప్యూటేషన్లు రద్దు చేయాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం తిరుమలాయపాలెం వచ్చిన డీఈఓ సోమశేఖరశర్మకు వినతిపత్రం అందజేశారు. కాకరవాయి హైస్కూల్‌లో విధులకు గైరాజరవుతున్న హెచ్‌ఎంపై చర్యలు తీసుకోవడమే కాక కొక్కిరేణి దళితవాడ స్కూల్ నుంచి టీచర్‌ను డిప్యూటేషన్ పేరిట పంపు తూ తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాల ని కోరారు. నాయకులు శ్రీను, గంట కృష్ణ, నిర్మల, గుగ్గిల్ల అశోక్, సత్యనారాయణ, యాదగిరి, కొమ్ము నాగేశ్వరరావు, వీరన్న, గాదె వరుణ్ పాల్గొన్నారు.

రక్తదానం, అన్నదానం

ఖమ్మం మామిళ్లగూడెం: మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా బీజేపీ నగర నాయకులు దార్ల శంకర్ గౌడ్, మల్లీశ్వరి ఆధ్వర్యాన రక్తదానం శిబిరం నిర్వహించారు. ఖమ్మం అయ్యప్ప స్వామి గుడి సెంటర్‌లో తల సేమియా పిల్లల కోసం శుక్రవారం ఈ శిబిరాన్ని ఏర్పాటుచేశారు. అలాగే, బీజేపీ టౌన్ అధ్యక్షుడు కుమిలి శ్రీనివాసరావు ఆధ్వర్యాన ఖమ్మంలోని జీవన సంధ్య వృద్ధాశ్రమంలో అన్నదానం చేశారు. ఈకార్యక్రమాల్లో నాయకులు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు, గల్లా సత్యనారాయణ, సన్నె ఉదయ్‌ప్రతాప్, రుద్ర ప్రదీప్, మంద సరస్వతి, కోటేశ్వరావు, సీలిమ, రమేష్, హుస్సేన్, రాము, నాగేశ్వరావు, ఫణికుమారి, నున్న రవి, వీరవెల్లి రాజేష్ గుప్త, కందుల శ్రీకృష్ణ, రాకేష్ దత్త ల్గొన్నారు.